క్లుప్తంగా

ఘనంగా గుర్రం జాషువా జయంతి

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు, అధ్యాపకులు జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి గుర్రం జాషువా ఎనలేని సేవలు చేశారన్నారు. సుమారు 200 ఖండ కావ్యాలు రచించిన మహానుభావుడని తెలిపారు. తెలుగు డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు జె.ప్రసాద్ మాట్లాడుతూ జాషువా చిన్నతనం నుంచి ఎన్నో అవమానులకు గురి అయ్యారన్నారు. పట్టుదలతో చదివి తెలుగు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతో మంది విద్యార్థుల జీవితాలు చక్కదిద్దారనిచెప్పారు. తెలుగులో గబ్బిలం, పిరదౌసి, క్రీస్తు చరిత్ర తదితర పుస్తకాలు(కావ్యాలు)రాసి పాఠకలోకానికి రంజింపచేశారని విద్యార్థులకు వివరించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మాడుగుల: అగ్ని ప్రమాదాల నివారణపై మండలంలోని ఎం.కోడూరు హైస్కూల్‌లో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై డెమో నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి వి.రాజేశ్వరరావు, ఎస్ఎఫ్‌వో రామారావు,సిబ్బంది వర్మ, మణికంఠ, ఎస్.వరహాలు తదితరులు పాల్గొన్నారు.

కేజే పురంలో ఫ్యామిలీ డాక్టర్

మాడుగుల రూరల్: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా కేజే పురం గ్రామ సచివాలయంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కేజే పురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.లీలాప్రసాద్ 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వీ పుష్పకాంతం, ఆరోగ్య సహాయకులు పి.శంకర్, ఏఎన్ఎంలు అచ్యుతాంబ, సత్య, సీహెచ్‌వో లలిత, ఆశ కార్యకర్తలు వరహాలమ్మ, గూనిపూడి లక్ష్మి, కళావతి, విజయ, పాల్గొన్నారు.

నాడు నేడు పనులు వేగవంతం

నాతవరం: నాడు-నేడు రెండవ విడత పనులు వేగవంతం చేయాలని ఎంఈవో తాడి అమృత్‌కుమార్ అన్నారు. ప్రధానోపాధ్యాయులతో బుధవారం సమావేశం నిర్వహించారు, మండలంలో 25పాఠశాలకు రెండవ విడతలో నాడు నేడు కింద రూ.12.65 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వాటిలో ఇంతవరకు రూ.3.50 కోట్లు మాత్రమే ఖర్చు చేశామన్నారు. మిగతా పనులు యుద్ధప్రతిపాదికన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని తెలిపారు.మధ్యాహ్నన భోజనం మెనూను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సీఆర్పీలు వెంకటలక్ష్మి, నాగేశ్వరరావు,గోవిందరావు,సత్యవేణిపాల్గొన్నారు.

గిడుతూరు ఉన్నత పాఠశాలలో మేరీమాటీ- మేరా దేశ్



ప్రతిజ్ఞ చేస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

మాకవరపాలెం: మేరీమాటి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని గిడుతూరు ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులంతా బుధవారం ప్రభాత బేరి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారికి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బాబ్జీరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మి, రిసోర్స్ పర్సన్ రాము తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పేద విద్యార్థికి ఆర్థిక సాయం



మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు మల్లేష్

నర్సీపట్నం: నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి విశాఖ ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన గిరిజన విద్యార్థి కొర్ర ఇస్సాకు హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు మల్లేష్ సతీమణి భాగ్య తన స్నేహితుల ద్వారా సేకరించిన రూ.64,000 అందజేశారు. ఈ సొమ్మును ఆ విద్యార్థికి మల్లేష్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ధనార్జన్, లక్ష్మణరావు, హెడ్ కానిస్టేబుల్ బాబురావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు

బుచ్చెయ్యపేట మండల సర్వసభ్యసమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం



సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజా ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగేశ్వరిదేవి

బుచ్చెయ్యపేట: విధినిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మంచిపాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తెలిపారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి అధ్యక్షతన బుచ్చెయ్యపేట మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ మీటింగ్ హాలులో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో అధికారుల తీరును పలువురు ఎండగట్టారు. సీతయ్యపేట గ్రామంలో రూ.80 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి ఆరు నెలలైనా నీరురావడం లేదని సర్పంచ్ వజ్రపు ఇందిర ఆవేదన వ్యక్తం చేశారు. దిబ్బిడిలో 40 ఇళ్లకు కుళాయిలు వేయకుండా వదిలేశారని సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, పోలేపల్లిలో నిధులు మంజూరైన జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభించకపోవడంపై సర్పంచ్ సీతా బుజ్జి ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హరీష్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్.భీమవరంలో జగనన్న భూ సర్వేలో అధికారుల తీరు వల్ల రైతులకు అన్యాయం జరిగిందని, ఒకరి పేరుపై ఉన్న భూములను మరొకరి పేరుపై నమోదు చేశారని సర్పంచ్ బల్లిన మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో రీసర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చినమదీన గ్రామంలో ఉన్న గంగరాజు చెరువులో 3.76 ఎకరాల భూమిని వియ్యపు అప్పారావు అనే రైతు ఆక్రమించాడని, ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ పచ్చికూర మంగవేణి, కొండపాలెంలో పెద చెరువులో రెండు ఎకరాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోలేదని సర్పంచ్ ముచ్చకర్ల భవానీ, పెదమదీనలో ఆక్రమణలో ఉన్న 50 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకోలేదని సర్పంచ్ కొల్లిమల్ల ధనలక్ష్మి మండిపడ్డారు. విజయరామరాజుపేటలో పబ్లిక్ మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీటీసీ బాలకృష్ణ, కేపీ అగ్రహారంలో మొలకెత్తని వరి విత్తనాలకు తిరిగి డబ్బులు అందించాలని, తగిన ఎరువులు అందుబాటులో ఉంచాలని సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, వడ్డాది శ్మశాన వాటికలో నీటి సౌకర్యం కల్పించాలని, ఎంపీటీసీలకు చెల్లించవలసిన 15 నెలల గౌరవ వేతనం అందించాలని ఎంపీటీసీ కోరుకొండ లీలావతి, రైతులకు తెలియకుండానే వారిపేరుపై ఉన్న భూముల వివరాలు మారిపోయాయని వాటిని సరిచేయాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు,జగనన్న కాలనీల్లో విద్యుత్ సదుపాయం కల్పించాలని సర్పంచ్ ముచ్చకర్ల శ్రీను తదితర్లు కోరారు. తప్పులు దొర్లిన భూముల వివరాలు సరిచేస్తామని తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వర్షాలు లేక పంటలు వేయని రైతులకు 80 శాతం రాయితీపై అపరాల విత్తనాలు అందజేస్తామని, మొలకెత్తని వరి విత్తనాలకు డబ్బులు చెల్లిస్తామని ఏవో భాస్కరరావు, విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ఏఈ రాజులు తెలిపారు. వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి,కోఆప్షన్ మెంబర్ కె. అచ్చింనాయుడు,ఎంపీడీవో సువర్ణరాజు తదితర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా అధికారులు

- గొలుగొండ మండల సమావేశంలో ఎంపీపీ మణికుమారి ఆగ్రహం



సభ్యులు తెలిపిన సమస్యలకు సమాధానం ఇస్తున్న తహసీల్దార్ ఆనందరావు

గొలుగొండ: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కొంతమంది అధికారులు బాధ్యతగా పనిచేయడం లేదని, ఇటువంటి అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ గజ్జలపు మణికుమారి అన్నారు. ఎంపీపీ అధ్యక్షతను గొలుగొండ మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని ప్రజలకు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గొలుగొండలో అనేక సంవత్సరాలు నుంచి ఎస్టీ,ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సర్పంచ్ కసిపల్లి బుజ్జి కోరగా ఈ విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి పట్టాల మంజూరుకు చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ ఆనందరావు చెప్పారు. గత సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల్లో ఎన్ని పరిష్కారం జరిగాయని వైఎస్ ఎంపీపీ సుర్ల బాబ్జి అధికారులను ప్రశ్నించగా విద్యుత్, విద్యా సమస్యలు పరిష్కారం చేశామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో డేవిడ్ రాజు, ఎంఈవో సత్యనారాయణ,ఏఏసీ చైర్మన్ కొల్లు సత్యనారాయణ, చోద్యం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'కు పక్కాగా ఏర్పాట్లు

- దేవరాపల్లి టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహణ రేపు
- ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో చిన్నికృష్ణ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో చిన్నికృష్ణ

దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లిలో ఈ నెల 29న జరిగే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి విచ్చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని అనకాపల్లి ఆర్డీవో ఎ.చిన్ని కృష్ణ స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించే టీటీడీ కల్యాణ మండపాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కలెక్టర్‌కు అర్జీలు ఇవ్వడానికి వచ్చే వారి కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని స్థానిక తహసీల్దార్ ఎం.లక్ష్మికి ఆయన సూచించారు. మిగిలిన వారికి సైతం కౌంటర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణ మండపం ఆవరణలో టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలను శుభ్రంగా చేయించి, ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, స్థానిక పంచాయతీ సెక్రటరీ ఎస్. శ్రీనివాసరావుకు సూచించారు.

ఖాళీగా 20 పీజీ సీట్లు

నర్సీపట్నం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎంఎస్సీ(ఆర్గానిక్ కెమిస్ట్రీ) మొదటి సంవత్సరంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు తెలిపారు. పీజీసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఈ నెల 29 వెబ్ఆప్షన్, 30న వెబ్ఆప్షన్ చేంజ్, అక్టోబర్ 3న సీటు కేటాయింపు ఉంటాయని, 5న కళాశాలలో రిపోర్టింగ్ చేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాహన మిత్ర కార్యక్రమం రేపు

దేవరాపల్లి: జిల్లా స్థాయి వాహన మిత్ర కార్యక్రమాన్ని ఈ నెల 29న దేవరాపల్లిలో నిర్వహించనున్నట్టు జిల్లా రవాణాశాఖ అధికారి కె.వి.ప్రకాశరావు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించే ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పటాన్‌శెట్టి తదితర్లు పాల్గొంటారన్నారు. టీటీడీ కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

పాడిపశువుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నర్సీపట్నం: రైతు భరోసా కేంద్రాల ద్వారా పాడి పశువులకు అందిస్తున్న సేవలను రైతుల్లోకి తీసుకువెళ్లాలని నర్సీపట్నం పశు సహాయ సంచాలకులు డబ్ల్యూ.రాంబాబు తెలిపారు. పెదబొడ్డేపల్లిలో బుధవారం నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాడిపశువుల నాణ్యమైన దాణా అందించాలన్నారు. రైతులు పాడి పశువుల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం రేపు

రావికమతం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్టు స్థానిక ఎంపీడీవో వెంకన్నబాబు బుధవారం తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సంబంధిత రికార్డులతో హాజరు కావాలని, పాలక వర్గ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొనాలని కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు



వినాయకుని దర్శించుకుంటున్న ఈర్లె అనురాధ, కిలపర్తి భాస్కరరావు

రావికమతం: వినాయక నిమజ్జనోత్సవాలు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా జరిగాయి. గాంధీనగర్‌లో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మహిళల చిటికెల భజన, కోలాటం, అమ్మోరు పాట,డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. కొఠారి వీధి, గాంధీనగర్‌లలోని వినాయక మండపాల వద్ద లడ్డూలను వేలం వేశారు. కొఠారి వీధిలో రూ.15,500, గాంధీనగర్‌లో రూ.8,900 చొప్పున భక్తులు వేలం పాడారు.

దేవరాపల్లి: వినాయక నవరాత్రి మహోత్సవాలను మండల కేంద్రం దేవరాపల్లిలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. స్థానిక బీరకవీధిలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వినాయక నవరాత్రి మహోత్సవాలలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు తదితర్లు పాల్గొన్నారు. మండపం ఆవరణలో ఏర్పా టు చేసిన భారీ అన్నసమారాధనను అనురాధ, భాస్కరరావు వడ్డన చేసి ప్రారంభించారు. అంతకు ముందు వినాయకుడిని దర్శించుకున్నా రు. అనంతరం వారిని ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

చోడవరం రూరల్: బెన్నవోలులో బుధవారం గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మూడెడ్ల శంకరరావు ఆధ్వర్యంలో బుధవారం అన్నసమారాధన నిర్వహించి, రాత్రి కోలాటాలతో గణేష్ నిమజ్జనాన్ని పూర్తి చేశారు.

మాజీ సర్పంచ్ సత్యనారాయణకు కన్నీటి వీడ్కోలు



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న జోగినాయుడు

నాతవరం: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎం.బి.పట్నం మాజీ సర్పంచ్ వర్రే సత్యనారాయణ మరణం పార్టీకి తీవ్ర లోటుని రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక క్రియేటీవ్ హెడ్ ఎల్.జోగినాయుడు అన్నారు. ఎం.బి. పట్నానికి చెందిన మాజీ సర్పంచ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మరణించారు. బుధవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన రెండు పర్యాయాలు, భార్య ఒకసారి పంచా యతీ సర్పంచ్‌గా పని చేశారు. కాంగ్రెస్‌పార్టీని వీడిన తర్వాత వైఎస్సార్‌సీపీలో నియోజకవర్గం క్రియాశీలకంగా వ్యవహరించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్ర పాదయాత్రలో కీలకంగా వ్యవహరించారు. ఆయనమృతిపట్ల రాజకీయాలకు అతీతంగా పలువురు సంతాపం తెలిపారు. జోగినాయుడుతో పాటు నర్సీపట్నం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, నాతవరం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అబ్దుల్ రజాక్, పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు శిరుసుపల్లి నర్సింగరావు, పైల పోతురాజు, ఎంపీటీసీ సభ్యులు బోళెం రాంప్రసాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు శెట్టి మోహన్, తుని పట్టణానికి చెందిన వైద్యులు లాలం సత్యనారాయణ తదితరులు సత్యనారాయణ భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైవాడలో జగనన్న శాశ్వత భూ హక్కు పట్టాల పంపిణీ

దేవరాపల్లి: రైవాడలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష సమగ్ర రీసర్వే పూర్తి కావడంతో 580 మందికి పట్టాలను స్థానిక తహసీల్దార్ ఎం.లక్ష్మిఅందజేశారు.వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా నాయుడు, ఉగ్రాకుల అప్పారావు, వీఆర్‌వో నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ లక్ష్మి పాల్గొన్నారు.

30న పుత్తడిగైరంపేటలో వైద్య శిబిరం

గొలుగొండ: పుత్తడిగైరంపేట గ్రామంలో ఈనెల 30న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో డేవిడ్‌రాజు, సీహెచ్‌వో ప్రసాద్ తెలిపారు. పుత్తడిగైరంపేటలో ప్రతి ఇంటికి వెళ్లి పథకం గురించి ప్రజలకు వివరించారు. పథకం బ్రోచర్లు విడుదల చేశారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వాల లక్ష్యం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న జెడ్పీటీసీ అనురాధ

కె.కోటపాడు : అందరికీ మెరుగైన వైద్యం అందించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ అన్నారు. స్థానిక సీహెచ్‌సీలో బుధవారం ఆయుష్మాన్‌భవ హెల్త్ మేళా కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో గల ప్రజల చెంతకే స్పెషలిస్ట్ వైద్యులను పంపి నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆయుష్మాన్‌భవ హెల్త్ మేళాలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, వైద్యులు నందకిషోర్, సునీల్, కల్యాణి, రమా, వైదేహి, ఎక్స్‌రే యూనిట్ ఇన్‌చార్జ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరటిసాగు లాభదాయకం



కూరగాయల విత్తనాల కిట్లను అందజేస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు : ఇంటి ఆవరణలోని ఖాళీ ప్రదేశాల్లో పెరటిసాగులో భాగంగా కూరగాయల మొక్కలను పెంచడం లాభదాయకమని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. డీఆర్‌డీఏ ద్వారా సరఫరా అయిన కూరగాయల విత్తనాలను స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేంద్రియ ఎరువులతో కూరగాయల మొక్కల పెంపకంతో ఆరోగ్యకరమైన పంటను పొందవచ్చని ఆయన తెలిపారు. ఏపీఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ 500 కూరగాయల విత్తనాల కిట్లు అందుబాటులో ఉన్నట్టు చెప్పారు. బీర, బెండ, కాకర, సొరకాయ, వంగ, గొంగూర, తోటకూర, కొత్తిమీర తదితర విత్తనాల కిట్ ఒక్కొక్కటీ రూ.60 ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ధర్మారావు, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, ఎంపీటీసీ చీపురుపల్లి అచ్చిబాబు, సీసీలు వెంకటరావు, సూర్యనారాయణ, సన్యాసిరావు, సీతంనాయుడు , సింహాచలంనాయుడు, సురేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాల విజయవంతానికి కృషి



బుచ్చెయ్యపేటలో అధికారులతో సమీక్షిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు విజయవంతం అయ్యేలా అధికారులు కృషి చేయాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు కోరారు. బుధవారం బుచ్చెయ్యపేటలో వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులతో వైద్యశిబిరాల ఏర్పాటుపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు,రోగులకు అనువుగా ఉండే ప్రదేశాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేసి, తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ఎంపీడీవో సువర్ణరాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో నలుగురు వైద్య నిపుణులు సేవలందిస్తారని చెప్పారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను అవసరమైతే 108లో ఆస్పత్రికి తరలించేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. తురకలపూడి,బుచ్చెయ్యపేట,వడ్డాది ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు సంధ్యారాణి, కృష్ణ,మౌనిక మాట్లాడుతూ వైద్య శిబిరంలో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు బలిరెడ్డి



బలిరెడ్డి సత్యారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బుచ్చెయ్యపేట: రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి రైతుబాంధవుడిగా మాజీమంత్రి బలిరెడ్డి సత్యారావు అన్నదాతల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు తెలిపారు. బుధవారం సత్యారావు వర్ధంతి సందర్భంగా వడ్డాదిలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సత్యారావు పెద్దేరు రిజర్వేయర్ నిర్మాణానికి కృషి చేశారని, నేలబావులు తవ్వించి వేలాది ఎకరాలకు సాగునీరు అందేలా చేశారన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేశారని, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా విశేష సేవలందించారని చెప్పారు. సీడీసీ మాజీ చైర్మన్ కర్రి తమ్మునాయుడు, చోడవరం,లక్ష్మీపురం పీఏసీఎస్‌ల పర్సన్‌ఇన్‌చార్జిలు దండెం వెంకటరావు,సేనాపతి సత్యారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంపల ఆనందీశ్వరరావు, నాయకులు కోట్ని ప్రసాద్, రామకృష్ణ తదితర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏ.కొత్తపల్లి విద్యార్థులు



విద్యార్థి ఓంకార్ వినయ్‌ను అభినందిస్తున్న కామేశ్వరరావు, మోహన్‌రావు



రగ్బీపోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి



రాష్ట్ర క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఇన్‌చార్జి ఎంఈవో పడాల్‌దాస్



ఏ. కొత్తపల్లిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న స్వర్ణలత

దేవరాపల్లి: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఏ. కొత్తపల్లి విద్యార్థులు ఎంపికయ్యారని స్థానిక హెచ్‌ఎం వై. స్వర్ణలత తెలిపారు. ఈ నెల 26న మాకవరపాలెం లో ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన అండర్-14 కబడ్డీ బాలుర విభాగంలో కె. సూర్యప్రకాష్, అండర్-14 బాలికల కబడ్డీలో కె.భానుమతి విశేష ప్రతిభ కనబరిచి అంతర జిల్లాల క్రీడా పోటీలకు అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులతో పాటు పీడీ కె. సూర్యప్రకాష్‌ను, స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, హెచ్‌ఎం వై.స్వర్ణలత అభినందించారు. చీడికాడలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడలలో ఏ. కొత్తపల్లి హైస్కూల్ క్రీడాకారులు అండర్-17 కబడ్డీ బాలికల విభాగంలో నలుగురు, అండర్-14 విభాగంలో నలుగురు ప్రథమ స్థానంలో నిలిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం స్వర్ణలత తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 12 మంది విద్యార్థులు ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆమె తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు..

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. దుర్గా ప్రసాద్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించాడు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయిలో ఈ నెల 26న మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-17 కబడ్డీ పోటీల్లో సత్త చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్‌తో పాటు పీడీ బి. బాబురావును మండల ఇంచార్జ్ ఎంఈవో-1, స్థానిక హైస్కూల్ హెచ్‌ఎం బి. పడాల్‌దాస్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు...

కె.కోటపాడు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో ఎ.కోడూరు హైస్కూల్ విద్యార్థి జె.ఓంకార్ వినయ్ ప్రతిభను చూపి అండర్-17 రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల 26న మాకవరపాలెంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ఓంకార్ వినయ్ ఉత్తమ ప్రతిభను చూపాడు. ఎంపికైన విద్యార్థికి నిర్వాహకులు మెడల్, షీల్డ్‌ను అందించారు. పాఠశాల హెచ్‌ఎం కె.కామేశ్వరరావు, పీఎంసీ కమిటీ వైస్ చైర్మన్ తర్రా మోహన్‌రావు, ఇన్‌చార్జ్ పీడీ ఆర్. రమేష్‌లు బుధవారం ఓంకార్ వినయ్‌ను అభినందించారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ...

చీడికాడ: మండలంలోని మంచాల మోడల్‌స్కూల్ నుంచి అండర్-18 రగ్బీ పోటీలకు ఐదు గురు బాలికలు ఎంపికై నట్టు ప్రిన్సిపాల్ కె.వెంకటలక్ష్మి తెలిపారు. జిల్లాలోని 10 కళాశాల నుంచి 150 మంది విద్యార్థినులు పాల్గొనగా రాష్ట్రస్థాయిలో 24 మంది ఎంపిక కాగా వారిలో ఐదుగురు మంచాల విద్యార్థినులైన ఎ.సరిత,జి.మోహన్,డి.లావణ్య,ఆర్.జ్యోతికలు ఉన్నారని తెలిపారు.వీరు వచ్చే నెల 1,2 తేదీల్లో కర్నూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ర పోటిల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థినులను ఆమె అభినందించారు.

మొక్కల పంపిణీ ప్రారంభం



మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ

రోలుగుంట: రాంబాబు మాస్టారును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ అన్నారు. మండల కేంద్రం రోలుగుంటలో నర్సీపట్నం ఏరియా వృక్ష సమితి ఆధ్వర్యంలో వివిధ జాతుల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ ఎంఈవో-1 జానుప్రసాద్-1, ఎంఈవో-2 పి.జగ్గారావుతో కలసి ప్రారంభించారు. ఈ మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టిన అప్పన రాంబాబు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది వేణు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.